చెన్నూరు వాసికి రాష్ట్రపతి మెడల్

చెన్నూరు : 2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ భద్రతను పరిరక్షించడంలో చేసిన సేవలకు గాను మండలంలోని బుడ్డాయపల్లెకు చెందిన టి.ఎం.నరసింహారెడ్డి కమాండెంట్ బిఎస్ఎఫ్ భారత రాష్ట్రపతి ద్వారా ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌ను అందుకున్నారు. ఆయన ఎస్ వి విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్‌సి పీజీ చేశారు. తర్వాత డైరెక్ట్ ఎంట్రీ గెజిటెడ్ ఆఫీసర్‌గా 1993 సంవత్సరంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో చేరారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ ఎలక్ట్రానిక్, డిజిటల్ కమ్యూనికేషన్, బెంగళూరులో కమాండెంట్ (శిక్షణ)గా విధులు నిర్వహిస్తున్నారు. నరసింహారెడ్డి జమ్మూ కాశ్మీర్ మిలిటెన్సీ, ఈశాన్య తిరుగుబాటు, ఒడిషాలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు, అనేక ఇతర అంతర్గత భద్రతా విధులతో పాటు ఇండో-బంగ్లాదేశ్, ఇండో-పాక్ సరిహద్దుల్లోని దేశంలోని అన్ని ప్రాంతాలలో పనిచేశారు. అదనంగా, అతను బిఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయంలో కమాండెంట్ ఆర్డినెన్స్‌గా విధులు నిర్వహించారు. ఆయన సేవలను డిజి బిఎస్ఎఫ్, భారత ప్రభుత్వం విస్తృతంగా ప్రశంసించింది.

ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామని, ఎక్కడా అధికారులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫిరెన్సు ద్వారా సాధారణ ఎన్నికల సన్నద్ధత ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్) ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విసి ముగిసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల వారికి ఎపిక్ కార్డులను జనరేట్ చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక వసతులు కల్పనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. కార్యక్రమంలో బద్వేలు ఆర్‌డిఒ వెంకటరమణ, ఎన్ఐసి అధికారి విజయ్ కుమార్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ ఎన్నికల సూపరిడెంట్ ధనుంజయ, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు. **సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియలకు సంబంధించి నియమితులైన నోడల్ అధికారులు కేటాయించిన విధులపై పూర్తి అవగాహన పెంచుకుని అవసరమైన ప్రణాళికాబద్ధంగా ముందస్తు ఏర్పాట్లను పట్టిష్టంగా చేపట్టాలని కలక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్‌లో మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌లతో కలిసి రానున్న ఎన్నికల ప్రక్రియకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఇఆర్ఒలు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి తగిన శిక్షణ అవసరమని, అందుకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లతో ట్రైనింగ్ ప్రోగ్రాంలను నిర్వహించాలన్నారు.

విసిలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం మహిళ హాస్టల్ లో బుధవారం రాత్రి విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయ్యి అస్వస్థకు గురయ్యారని సంఘటన పై అధికారులు సమగ్ర విచారణ జరిగి బాధ్యులు పై చర్యలు తీసుకుని విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం యోగివేమన యూనివర్సిటీలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి యూనివర్సిటీ బాలికల హాస్టల్ లో విద్యార్థులకు భోజన సమయంలో ఫుడ్ పాయిజన్ అయ్యి వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. దీనిని యూనివర్సిటీ అధికారులు రహస్యంగా దాచి బయటికి తెలియకుండా విద్యార్థులను రహస్యంగా చికిత్స అందించడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. గడిచిన ఇన్ని సంవత్సరాల కాలంలో యూనివర్సిటీ హాస్టల్ సమస్యలపై విద్యార్థులు తరచూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడం చేతనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. గతంలో కూడా విద్యార్థుల భోజనంలో కూరలలో విష కీటకాలు దర్శనం ఇచ్చిన సంఘటనలు చాలా వరకు ఉన్నాయని చెప్పారు. సమావేశంలో నాయకులు సురేష్,రాఘవ,ప్రభు పాల్గొన్నారు. **విద్యార్థుల అస్వస్థతపై చర్యలు తీసుకోవాలి ..** యోగి వేమన విశ్వవిద్యాలయంలో విద్యార్థుల అస్వస్థతకు కారకులైన వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఎస్ఎఫ్ఐ యూనివర్శిటీల కన్వీనర్ ఎం.ఆర్. నార్శక్లీక్, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు వైవీయూ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వేమన యూనివర్సిటీలో తరచూ ఇలాంటి సంఘటనలు పురాతనవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇలాంటి అంశాలపై పూర్తి దృష్టి సాధించాలని కోరారు. అనారోగ్య బారిన పడిన విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమస్యలు పునరావతమైతే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలు కఠినతరం

ప్రజాశక్తి - కడప

ప్రయాణికుల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్‌తోపాటు, నగర కమిషనర్, ప్రవీణ్ చంద్, ఎఎస్‌పి సుధాకర్, కమిటీ మెంబర్ కన్వీనర్, డిటిసి మీరా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై సూచిక బోర్డులు పెట్టాలన్నారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్లు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికేడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్‌లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి, ఇఇ విజయ్ భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో, మానవతా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన తాహిర్

ప్రజాశక్తి - కడప అర్బన్

జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎస్.ఎం.డి తాహిర్ టిడిపిలో చేరారు. శుక్రవారం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తాహిర్‌కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాదులోని చంద్రబాబు నివాసంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మైనారిటీలకు మేలు జరిగే ప్రతి పనిలో ముందుంటామని పేర్కొన్నారు. జిల్లా మైనారిటీలు తమ మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటామని తెలిపారు. మైనారిటీ ఎదుగుదలకు పెద్ద పీట వేస్తామన్నారు.

పార్టీ కండువా వేసి తాహిర్‌ను ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

తాగునీటి సమస్య తీర్చాలని రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి - మైదుకూరు

పది రోజులుగా తమ వీధిలో తాగునీరు రావడం లేదంటూ శుక్రవారం పట్టణంలోని 9వ వార్డు మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి తమ నిరసన తెలిపారు. కడప రోడ్డులోని స్టేట్ బ్యాంక్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజులుగా తాగునీరు రాకపోతే తాము ఎలా బతకాలని, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని వాపోయారు. ఇంటి, నీటి పన్నులు కచ్చితంగా వసూలు చేసే అధికారులకు తమ గోడు పట్టదా అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు వీలైనంత త్వరగా తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు రోడ్డుపై నిరసన తెలుపుతూ కాసేపు ట్రాఫిక్ స్తంభించింది.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మహిళలు

నోటీసులపై పునరాలోచించాలని వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు ఇచ్చిన నోటీసులపై పునరాలోచించాలని సిఐటియు నగర అధ్యక్షులు పి.చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వైద్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు ఎమ్ఎల్‌టి, డిఎల్ఎంటి, బిఎస్ ఎంఎల్‌టి వృత్తిపరమైన కోర్సులు చదివి ఉత్తీర్ణులై సర్టిఫికెట్లు పొందిన చాలామంది యువత నిరుద్యోగులుగానే ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి నియామకాలు లేక స్వతంత్రంగా తమ జీవనం గడపడానికి మెడికల్ ల్యాబ్స్ చాలా సంవత్సరాలుగా జిల్లాలో నడుపుకుంటున్నారని తెలిపారు. ఇటీవల పెథాలజిస్టులంతా సుప్రీం కోర్టును ఆశ్రయించగా కోర్టు ప్రతి మెడికల్ ల్యాబ్ వారు తప్పకుండా పెథాలజిస్టును నియమించుకోవాలని తీర్పు ఇచ్చిందని చెప్పారు. దీనికి అనుగుణంగానే జిల్లా వైద్య శాఖ అధికారి నిరుద్యోగులైన ల్యాబ్ టెక్నీషియన్లకు నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. టెక్నీషియన్లకు ఇచ్చినటువంటి నోటీసులపై మరోసారి పునరాలోచించాలని ఆ వృత్తి విద్యలో ఉత్తీర్ణులై,నిరుద్యోగులైన వారిని రోడ్డున పడేయకుండా ప్రభుత్వం వీరి సమస్యల్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

బాలికోన్నత పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి -ఖాజీపేట

స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను డిఇఒ అనూరాధ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం, పాఠశాల సమస్యలను హెచ్ఎం సుజాతను అడిగి తెలుసుకున్నారు. పది పరీక్షలను కట్టు దిట్టం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆమె వెంట ఎంఇఒలు నాగ స్వర్ణలత, నాగరాజు, ఉపాధ్యాయులున్నారు.

హెచ్ఎంతో మాట్లాడుతున్న డిఇఒ అనురాధ

నారాయణ స్కూలులో పద్య పోటీలు

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని హౌసింగ్ బోర్డ్ బ్రాంచ్ నారాయణ స్కూల్‌లో విద్యార్థులకు రైమ్స్ కాంపిటీషన్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ గీత తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎజిఎం శ్రీనివాసులు, ఆర్ఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ చిన్నపిల్లల్లో ఉత్సాహాన్ని పెంచడానికి, వారి తెలివితేటలు పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగప డతాయన్నారు. ఒక్క నారాయణ విద్యాసంస్థల్లో మాత్రమే ఇలాంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ సమస్యలపై ప్రజా ఉద్యమం

ఢిల్లీ కాల్పుల్లో అమరుడైన శంభోకరన్ సింగ్‌కు అఖిలపక్షం నివాళి, నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రధానమంత్రి మోడీ కపట ప్రేమ నమ్మే స్థితిలో రైతులు లేరని, గ్రామీణ సమస్యలపై ప్రజా ఉద్యమం చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం పాత బస్టాండ్ మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్‌లో ఢిల్లీ రైతు ఉద్యమంలో అమరుడైన శంభోకరన్ సింగ్‌కు వామపక్ష, అఖిలపక్ష పార్టీలు సంయుక్తంగా నిరసన ఆందోళన నిర్వహించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జనతాదళ్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 2020 లో ఢిల్లీ కేంద్రంగా ఐక్య రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలని ఒక ఏడాది పైగా దేశ రాజధానిలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రైతాంగం కఠోర ఉద్యమం నిర్వహించారని పేర్కొన్నారు. ఫలితంగా, రైతుల ప్రాణార్పణతో దిగివచ్చిన కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి, బిజెపి పార్లమెంటులో తెచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కు తీసుకుందని తెలిపారు. స్వామినాథ్ కమిషన్ ప్రధాన సిఫారసులైన రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర, పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం ప్రభుత్వం చట్టబద్ధంగా కల్పించాలని చెప్పారు. దేశీయ రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు మార్కెట్ చేసుకోవటానికి అనుగుణంగా, విదేశీ ఆహార ఉత్పత్తుల దిగుమతి పై చట్టపరమైన ఆంక్షలు ఉండాలని తెలిపారు. దేశ ప్రజలకు తిండి పెట్టే రైతులకు, వ్యవసాయ కూలీలకు పెన్షన్ సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైరింగ్ చేయటం, రైతుల ప్రాణాలను బలి తీసుకోవడం చూస్తుంటే బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం ప్రకటించిన తీరుగా ఉందని పేర్కొన్నారు. మోడీకి ఊడిగం చేసే జనసేన, టిడిపి, వైసిపిలకు ప్రజలు వారి రాజకీయ చైతన్యంతో బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. దీనికి ఏప్రిల్ లో జరగబోయే దేశ 18వ సార్వత్రిక ఎన్నికలు కాబోతున్నాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, కె.శ్రీనివాసులు రెడ్డి, బి. దస్తగిరిరెడ్డి, సిపిఎం నాయకులు జి.ఓబులేసు, చంద్రారెడ్డి , రాజేంద్ర, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, బాదుల్లా, వెంకట శివ, భాగ్యమ్మ , మద్దిలేటి పాల్గొన్నారు.

రైతులపై కాల్పులను వ్యతిరేకిస్తూ ధర్నా

ఢిల్లీ సరిహద్దుల్లో మద్దతు ధర చట్టం చేయమని, మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోరాటం సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రెండవ దఫా రైతాంగం మొదలుపెట్టిన ఉద్యమంపై హర్యానా బిజెపి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించి యువరైతును బిజెపి ప్రభుత్వం బలి తీసుకుందని సిఐటియు, ఎఐటియు నాయకులు పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ శుక్రవారం ఎఐటియుసి, సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి మనోహర్ ఎఐటియుసి జిల్లా డిప్యూటీ సెక్రెటరీ బాదుల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి. ఎం. ఓబులేసు, ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జిల్లా నాయకులు యానాదయ్య, ఎఐటియుసి, సిఐటియు నగర నాయకులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** పోలీస్ కాల్పులలో చనిపోయిన యువ రైతుకు వెంటనే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగ పోరాటానికి మద్దతుగా నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు రవి, బీబి, శ్రీనివాసులు, రామకృష్ణ, ముత్యాల చెన్నయ్య. ప్రకాశం, షరీఫ్, స నాయకులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించమని రైతులు అడుతుంటే వారి న్యాయమైన కోరికను తీర్చకుండ వారిపట్ల కర్కషంగా వ్యవహరిస్తూ యువరైతు ప్రాణం తీయడం బిజెపికి సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ కాల్పుల్లో మృతి చెందిన యువరైతుకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌సర్కిల్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షులు చంటి రవి శేఖర్ చెన్నారెడ్డి, సర్వేశ్వరి, రాములమ్మ, వెంకటేష్, శీను, హరి పాల్గొన్నారు.

కడప మహవీర్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న అఖిలపక్షం నాయకులు

పోరుమామిళ్ల, ప్రొద్దుటూరులలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - కడప

220 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా ఈనెల 24న ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు కడప కార్పొరేషన్ పరిధిలోను, ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు చింతకొమ్మదిన్నె, వల్లూరు, చెన్నూరు, పెండ్లిమర్రి మండలాల పరిధిలోను విద్యుత్ అంతరాయం ఉంటుందని కడప డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

కొత్త సర్వీసుల విడుదలలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఎస్. రమణ హెచ్చరించారు. శుక్రవారం కడపలోని విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త సర్వీసుల, ఇతర సేవల కోసం ప్రజలు నమోదు చేసుకున్న తర్వాత సంస్థ నిర్దేశించిన కాల వ్యవధిలో విడుదల చేయాలన్నారు. ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో వినియోగదారులను సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇ రమణ

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి

బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నేషనల్ రూరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా సమ్మెలో పిలుపులో భాగంగా శుక్రవారం నగరంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదుట యూనియన్ అధ్యక్షులు హరి ప్రసన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమం, ఉద్యోగులు ఆందోళన చేస్తూ ఉంటే పాలకులు, డైరెక్టర్లు పట్టించుకోకుండా ఉద్యమాన్ని నీరు కార్చే పద్ధతిలో ఉన్నారని విమర్శించారు. ప్రయివేట్ సెక్టార్ బ్యాంకులను ప్రోత్సహించే విధంగా పాలకులు ఉన్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సేవ చేస్తున్న బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. బ్యాంకులలో ఖాళీగా ఉన్న 30 వేల పోస్టులను తక్షణ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వన్ టైం స్పెషల్ రిక్రూమెంట్ డ్రైవర్ ద్వారా పర్మినెంట్ చేయాలని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రోజువారీ వేతన కార్మికులందరిని ఒకేసారి క్రమబద్ధీకరించాలని కోరారు. ఇన్సూరెన్స్ ప్రోడక్ట్స్ క్రాస్ సెల్లింగ్‌ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, వామపక్ష కేంద్ర కార్మిక సంఘ నాయకులు, పోస్టల్ ఉద్యోగ నాయకులు, రాయలసీమ పరిధిలోని బ్యాంకు ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

పరిశోధన పత్రాలు సమర్పిస్తున్న విద్యార్థులు

పరిశోధన పత్రాల సమర్పణ

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పురుషుల కళాశాలలో ద్వితీయ, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయి ఐసిఎస్ ఎస్ఆర్ సెమినార్‌లో పరిశోధన పత్రాలు సమర్పించడం పట్ల డాక్టర్ జి రవీంద్రనాథ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులలో పరిశోధన పట్ల ఆసక్తిని కలిగించటానికి ఇటువంటి పత్ర సమర్పణలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. శుక్రవారం పత్రాల సమర్పణ చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు బహూకరించి అభినందించారు. విద్యార్థులు ముందు ముందు మన కళాశాలలో అలాగే వివిధ కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో నిర్వహించేటటువంటి జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పత్ర సమర్పణ చేయాలని సూచించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాలు రామకృష్ణ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కోయంబత్తూర్ వారు నిర్వహించినటువంటి జాతీయస్థాయి సదస్సులో విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎంలో ఇండోర్ స్టేడియం ప్రారంభం

ప్రజాశక్తి-కడప అర్బన్

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో భారత దేశంలోనే అతి పెద్ద (ఎత్తు పరంగా) రెండవ ఇండోర్ స్టేడియాన్ని కళాశాల కరస్పాండెంట్, ట్రేజరర్ కందుల రాజేశ్వరమ్మ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండోర్ స్టేడియంలో ఆధునిక వసతులతో కూడిన జిమ్, బ్యాడ్మింటన్ బాస్కెట్ బాల్, వాలీ బాల్, సిస్టో బాల్ వంటి క్రీడల కోర్టులను ఏర్పాటు చేశామన్నారు. ప్రేక్షకులు వీక్షించడానికి 2000 మంది సీటింగ్ కెపాసిటీ గల గ్యాలరీ, 100 మంది సీటింగ్ కెపాసిటీ గల విఐపి లాంజ్ సెంట్రలైజ్ ఎయిర్ కూలర్ 2.5 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ. 8 కోట్ల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ ఇండోర్ స్టడియం నిర్మించడం తమ తండ్రి కందుల శివానందండ్డి కల అని ఆయన కల నేరవేర్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కందుల రాజమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, కెఒఆర్ఎం కళాశాల చైర్మన్ శనివారపు వెంకట శివారెడ్డి, ప్రముఖ బహుళ జాతీయ సంస్థ జిఎన్‌డి సొల్యూషన్స్ (బెంగళూరు), సిఇఒ శివారెడ్డి, ఐసిఐ స్టూడెంట్ చాప్టర్ (విజయవాడ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ జగదీష్, ఏ.పి.పరిశ్రమల శాఖ సలహాదారులు రాజోలి వీరా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్. విఎస్ఎస్ మూర్తి, కెఎల్ఎం మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.వి రత్నమ్మ, డీన్లు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి స్పోర్ట్స్ అరేనాను ప్రారంభిస్తున్న కందుల రాజేశ్వరమ్మ

వాలంటీర్ల పాత్ర కీలకం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

సన్మానం పొందిన వాలంటీర్లతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చిలమకూరు ఎంబిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకే అందేలా వాలంటరీ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. వారి సేవలు ఎనలేనివని కొనిడాయారు. ఎంపిడిఒ రంతుల్లయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 191 మంది వాలంటీర్లు ఉన్నారని, వారిలో ఐదుగురిని సేవా రత్న అవార్డులకు, మిగిలిన 186 మందిని సేవా మిత్ర అవార్డులకు ఎంపిక తెలిపారు. అనంతరం వారికి ప్రశంసా పత్రం, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, జడ్‌పిటిసి బాలయ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

అన్నదానం చేస్తున్న దాతలు

పట్టణంలోని శ్రీనివాసహాల్ రోడ్డు సమీపంలో ఉన్న అంధుల ఆశ్రమంలో శుక్రవారం వై.ఎస్. భాస్కరెడ్డి జన్మదినం సందర్భంగా పులివెందుల బలిజ సంఘం ఉపాధ్యక్షులు తోటం శెట్టి హరికుమార్ రాయల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్, ఎపి పౌరసరఫరల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరితో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అంధులకు పంచి పెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటంశెట్టి హరికుమార్ మాట్లాడుతూ వై.ఎస్. భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కో- ఆప్షన్ చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్ రెడ్డి 74వ జన్మదినం సందర్భంగా 18 మంది విభిన్న ప్రతిభావంతులకు త్రీ వీలర్ స్కూటీను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక సిఎం కార్యాలయంలో తన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వికలాంగులకు స్కూటీలు అందజేశారు. అనంతరం వ్యవసాయ మందు కొట్టే యంత్రాలను ఎస్‌సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో 28మంది రైతులకు పంపిణీ చేశారు.

మిల్క్ అనలైజర్ కొనుగోలుకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ముద్దనూరు

పాల కేంద్రాలు, డెయిరీలు, కూలింగ్ కేంద్రాల్లో పాలలో కొవ్వు శాతం ఇతర ఘన పదార్థాలను కొలిచేందుకు పాలను పరీక్షించే (మిల్క్ అనలైజర్) కొనుగోలుకు నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలని పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మిల్క్ ప్రొక్యూర్మెంట్ (ప్రొటెక్షన్ అఫ్ ఫార్మర్స్) అండ్ ఎన్‌ఫోర్స్‌మెర్ట్ ఆఫ్ సేఫ్టీ అఫ్ మిల్క్ స్టాండర్డ్ రూల్స్ అమలులోకి తెచ్చిందన్నారు. దీని ప్రకారం మిల్క్ అనలైజర్ (పాలు పరీక్షించే పరికరం) ఉపయోగించి పాల సేకరణ చేసే ప్రతి పాల కేంద్రం, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు, పాల డెయిరీ మిల్క్ అనలైజర్ ఉపయోగించే వారు కొనుగోలు చేయాలన్నారు. ఈ పరికరం పాలలో కొవ్వు శాతం ఘన పదార్థాలు ఇతర ఘన పదార్థాలను కొలిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. పరికరానికి సంబంధించి డాక్టర్ ను సంప్రదించాలన్నారు. మిల్క్ అనలైజర్ కోసం ahd. aptonline.inలో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని వాసా శ్రీనివాస తెలిపారు.

సిరిగేపల్లి వాసికి డాక్టరేట్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అబ్బుదాస్ శివరామకృష్ణకు గ్లోకల్ విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. చంద్ర శేఖర్ తెలిపారు. మండలంలోని సిరిగేపల్లి గ్రామానికి చెందిన శివరామకృష్ణ 2019–2024 విద్యా సంవత్సరం నుంచి గ్లోకల్ విశ్వ విద్యాలయంలోని డాక్టర్ సంజయ్ మిశ్రా ఆధ్వర్యంలో కామర్స్ విభాగంలో రోల్ ఆఫ్ సోషల్ మీడియా మార్కెటింగ్ ఎన్ హన్సింగ్ పైన పరిశోధన పూర్తి చేశారని తెలిపారు. ఈ నెల 10న డాక్టరేట్ ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

తుట్టే రామాంజనేయులు యాదవ్‌కు అభినందన లేఖ

ప్రజాశక్తి - ఖాజీపేట

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా మైదుకూరు నియోజకవర్గ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రామాంజనేయులు యాదవ్ (రాము యాదవ్) శుక్రవారం అభినందన లేఖ అందుకున్నారు. టిడిపి నిర్వహిస్తున్న మన టిడిపి యాప్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు, తెలుగుదేశం పార్టీ సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు చేరువయ్యేలా యాప్ ద్వారా అవగాహన కల్పించి పది వేల పాయింట్స్ సాధించడం గర్వకారణం అని కొనియాడుతూ అభినందన లేఖ అందించారు. మన టిడిపి యాప్‌ను అందరూ వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పార్టీ పిలుపునిచ్చినట్లు రాము పేర్కొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా

ప్రజాశక్తి-లింగాల

డ్వాక్రా మహిళలకు ఆసరా ఆర్థిక భరోసా అని ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు 4 విడతలుగా మాఫీ చేశారని తెలిపారు. మండలంలో మొత్తం ఐదువేల డ్వాక్రా మహిళలకు గాను రూ. 17. 50 కోట్ల రుణాలు మాఫీ చేశారని చెప్పారు. డబ్బులను మహిళల ఖాతాలో జమ చేశారన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డి కుమార్‌రెడ్డి, లింగాల వైసిపి ఇన్‌ఛార్జ్ అభిషేక్ రెడ్డి, ఎంపిపి లక్ష్మీదేవి, మాజీ ఎంపిపి సుబ్బారెడ్డి, రమాదేవి, కడప పార్లమెంట్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - పోరుమామిళ్ల

మండలంలోని రామిరెడ్డి కుంట సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఆర్మీ జవాన్ మనోజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుపతి, అంజి ఐరుపుకి తీవ్రగాయాలు కాగా స్థానికులు వెంటనే 108 సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కడప రిమ్స్ కు తరలించారు. ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం గంజపల్లె గ్రామానికి చెందినవారుగా పోలీసుల నుంచి సమాచారం. వీరు బైక్ పై వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. కేసు నమోదు చేసుకుని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి విచారణ చేపట్టారు.

కారు బోల్తా : ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-లింగాల

మండల కేంద్రమైన లింగాలలో శుక్రవారం కారు బోల్తా పడి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, జయలలిత, రామకుమారి, ఈశ్వరమ్మ, కుమారస్వామి పులివెందుల నుంచి లింగాలకు కారులో వస్తుండగా లింగాల వంక సమీపంలో ఓ రైతు ద్విచక్రవాహనంతో గడ్డిమోపుతో ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ఆయన్ను తప్పించబోయిన కారు అదుపు తప్పి పొలంలో పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో కారులో ఉన్న లక్ష్మీదేవి, జయలలిత, రామకుమారికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : డిపిఒ

ప్రజాశక్తి - వేంపల్లె

సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ ప్రభాకర్‌రెడ్డి

వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ముందుగా సిబ్బందితో వారు చేపట్టే విధులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రతి వీధిలో తాగునీరు సరఫరా అయ్యే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. తాగు నీటి ఇబ్బందులు ఉన్నాయని ప్రజల నుంచి ఫిర్యాదు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పనులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజలు రోగాల భారిన పడకుండా అయా ప్రాంతాల్లో చెత్తను రోజూ తొలగించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. డ్రెయినేజీ కాలువల్లో చెత్తను తొలగించి నీరు రోడ్లపైకి రాకుండా చేయాలని తెలిపారు. ఇంటి, నీటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని సిబ్బందిని కోరారు. పన్నుల వసూలు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. విధులు సక్రమంగా చేయక పోతే అలాంటి సిబ్బందిని తొలగిస్తామని హెచ్చరించారు. పంచాయతీకి పేరు వచ్చే విధంగా సిబ్బంది కూడ విధులను నిర్వహించాలని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2023–24కు సంబంధించి రూ.16 కోట్ల పన్ను బకాయిలుండగా ప్రస్తుతం 4 కోట్లు వసూలు చేసినట్లు చెప్పారు. మార్చి ఆఖరు నాటికి వంద శాతం పూర్తి చేస్తామని చెప్పారు. పన్నుల వసూళ్లలో అవినీతిని ఆరికట్టేందుకు ఆన్ లైన్ ద్వారా ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇక మీదట ఇంటి యజమానులు గ్రామపంచాయతీ అకౌంట్‌కు చెందిన ఫోన్ పేలో పన్నులు చెల్లించవచ్చన్నారు. పాడా నిధుల కింద పులివెందుల నియోజకవర్గంలోని మండలాలకు 7090 వీధి లైట్లు మంజూరు అయినట్లు చెప్పారు. మంజూరైన వీధి లైట్లును పంచాయతీల్లోని ఆయా ప్రాంతాల్లో అమర్చుతారన్నారు. సమావేశంలో జమ్మలమడుగు డిఎల్‌పిఒ రమాదేవి, ఇఒపిఆర్‌డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి, జనసేన ప్రభుత్వమే లక్ష్యం : భూపేష్‌రెడ్డి

టిడిపి మేనిఫెస్టోను అందజేస్తున్న భూపేష్‌రెడ్డి, జనసేన నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాబోవు ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జమ్మలమడుగు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాల భూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జనసేన కో– ఆర్డినేటర్లతోనిర్వహించారు. ముందుగా సంజామల మోటులో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సుచార్జీలు పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, బాల పుల్లారెడ్డి బ్రదర్స్, జనసేన జమ్మలమడుగు కో – ఆర్డినేటర్స్ నల్లంశెట్టి నాగార్జున, డేరంగుల జగదీష్, రామ్ మోహన్, మంత్రి శీను, మునీశ్వర్ రెడ్డి, గురు కుమార్, పవన్, వెంకటరమణ, కృష్ణ, సురేష్, బాలకృష్ణ, అనంత నాయుడు, రామయ్య, శ్రీను, శివకృష్ణ, మునిస్వామి, కృష్ణారెడ్డి, రఫీ,నవీన్ రాయల్, చిన్న పుల్లయ్య, నరేంద్ర, నల్లప్ప, నరసింహులు, దేవేంద్ర, రాము, రామకృష్ణ, గురు శేఖర్, కుళాయి రెడ్డి, మహేష్ రాయల్, ఋషి కుమార్, బాలాజీ, వెంకట కృష్ణయ్య, చౌరెడ్డి, బెల్లాల శ్రీను, వెంకటరమణ, రవి,నాగరాజు, ఓబులేసు,వెంకటేష్, భాగ్యమ్మ జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానుల పాల్గొన్నారు. **వేంపల్లె :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం టిడిపితోనే సాధ్యమవుతుందని పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని గాంధీ రోడ్డు, మైయిన్ బజార్, అమ్మలారిశాల వీధిలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. బిటెక్ రవితోపాటు సతీమణి లతారెడ్డి, జనసేన పులివెందుల ఇన్‌ఛార్జి హరిష్ ఇంటింటికి వెళ్లి ఉమ్మడి జనసేన, టిడిపి మేనిఫెస్టోల కరపత్రాలను ప్రజలకు ఇచ్చి సైకిల్‌కు ఓటు వేయాలని కోరారు. అడుగడుగునా బిటెక్ కు ప్రజలు, టిడిపి కార్యకర్తలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, జగన్నాథరెడ్డి బాలస్వామిరెడ్డి, రామగంగిరెడ్డి, రెడ్డి కిషోర్, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, గోపాల్ రెడ్డితో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం చేయడం తగదు : 'రాచమల్లు'

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి 130 నుండి 140 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోనికి వస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ వార్డు పరిధిలోని స్వరాజ్యనగర్ సంజీవనగర్, గోకుల్‌నగర్‌లో పర్యటించి రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌ను, ఎమ్మెల్యేగా తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడుతూ 3వ వార్డు కౌన్సిలర్ జంబాపురం వెంకటలక్ష్మి భర్త జంబాపురం రామాంజనేయరెడ్డి ద్వారా తాను రెండు సార్లు మోసపోయానని పేర్కొన్నారు. మొదటిసారి కౌన్సిల్ ఎన్నికల్లో తమపార్టీ జెండా గుర్తుతో తాము ఇచ్చిన డబ్బుతో అనుచరుల సహకారంతో కౌన్సిలర్‌గా గెలిచి స్వార్థ పూరితంగా ఆలోచించి టిడిపికి మద్దతిచ్చారని అన్నారు. ఆయన్ను చేరదీయకుడదని అప్పుడే నిర్ణయించుకున్నానన్నారు. కానీ రామాంజనేయరెడ్డి తన భార్యబిడ్డలతో తనను కలసి మొదటిసారి తప్పైపోయింది, క్షమించమని రెండవసారి ఇలాంటి తప్పు జరగదని కళ్లావేళ్లాపడితే క్షమించి సుమారు రూ.14లక్షలు తీసుకొని రెండవసారి వైసిపి జెండా గుర్తుతో కౌన్సిలర్‌గా గెలిపించుకున్నామన్నారు. రెండవసారి కూడ అదేతప్పు చేశాడన్నారు. 3వ వార్డులో వైసిపికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ టిడిపికి మద్దతిస్తున్నాడన్నారు. తమ పార్టీ ద్వారా గెలిచిన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి ఏపార్టీవైపైనా వెళ్లమని చెప్పా మన్నారు.

ప్రతి గ్రామంలో తపాలా సేవలు

జమ్మలమడుగు రూరల్ : గ్రామ గ్రామానికి మరింత చేరువుగా తపాలా సేవలు ఉన్నాయని తపాలా శాఖ ప్రొద్దుటూరు సూపరింటెండెంట్ జి.కిరణ్ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు సబ్ డివిజనల్ ఆఫీస్ పరిధిలో ఎంపిడిఒ కార్యాలయ సభాభవనంలో గ్రామీణ తపాలా ఉద్యోగులకు పోస్ట్ ఆఫీస్ సేవింగ్ ఖాతాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎస్‌బి, ఆర్‌డి, ఎస్‌ఎస్‌ఎ, పిపిఫ్, ఆర్‌పిఎల్‌ఐ, పిఎల్‌ఐ ఖాతాలు మరింత విస్తృతం చేయాలన్నారు. ఇంటింటికి తపాలా ఖాతా తప్పని సరిగా ప్రారంభించేలా చూడాలని కోరారు. జమ్మలమడుగు సబ్ డివిజనల్ అధికారి అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు మరింతగా కృషిచేసి తపాలా ఖాతాలు ప్రారంభించి శాఖ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సబ్ డివిజనల్ గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపన్యాస పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర సంగతాన్ ఆంధ్ర ప్రదేశ్ వారి నిర్వహించిన 'మై భారత్ – వికసిత భారత్ ఏ –2047' అనే ఉపన్యాస పోటీలు శుక్రవారం ముగిశాయి. పోటీలో కడప ఉమెన్స్ కళాశాలకు చెందిన సయ్యద్ సానియా, ట్రిపుల్ ఐ టీ విద్యార్థిని వెన్నెల తృతీయ విజేతలుగా నిలిచారని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ తెలిపారు.

నిరుద్యోగ యువతను మోసగించిన జగన్ : పిసిసి

వేంపల్లె : సిఎం జగన్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించిందని రాబోవు ఎన్నికల్లో వైసిపికి యవత బుద్ధి చెబుతారని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తెస్తామని చెప్పారని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ప్రతి ఎడాది జాబ్ క్యాలెండరును విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. జగన్ మాటను నమ్మి నిరుద్యోగ యవత ఓట్లు వేసి జగన్‌ను గెలిపించారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ నిరుద్యోగులను ముంచేశారని వాపోయారు. అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పి దగా డిఎస్సీని విడుదల చేశారని తెలిపారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ శాంతియుతంగా చలో సెక్రటేరియట్‌కు పిలుపును ఇస్తే పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డిని, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టులు చేయడం నిరంకుశత్వం అన్నారు. కాంగ్రెసు పార్టీ అంటే సిఎం జగన్ కు ఎంత భయం ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులు అందరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తులసిరెడ్డి చెప్పారు.

అజ్ఞానపు చీకట్లను తరిమి వేసిన సద్గేబాబా

ప్రజాశక్తి - వల్లూరు



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

నవ సమాజంలో పీడిత వర్గాలలో అజ్ఞానపు చీకట్లను సంత్ గాడ్గే బాబా మహారాజ్ తరిమి వేశారని కడప రజక ఎంప్లాయిస్ ప్రొఫెసనల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలేపాటి ఎల్లప్ప అన్నారు. శుక్రవారం కడప నగరంలోని నాగరాజు పేట రఘు స్టూడియో కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా మహారాజ్ 148వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా మహారాజ్ స్వచ్ఛభారత్ పితామహుడుగా, ప్రముఖ వాగేయ కారుడిగా, సంఘసేవకుడిగా అనేక ప్రజాసేవలో చేసి 141 పాఠశాలలు స్థాపించి పీడిత వర్గాల్లో అజ్ఞానపు చీకట్లను తరిమివేసి నూతన చైతన్యాన్ని వెలిగించేందుకు జ్యోతిల పని చేసిన దార్శనికుడు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు సబ్బునరసయ్య, సి.వి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెన్నూరు శ్రీనివాసులు, సి.వి సురేంద్ర, ట్రెజరర్ జయరాముడు, కార్యదర్శి రాము పాల్గొన్నారు.

మహారాజశ్రీ కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO:527/2021

Between:

1.చెవుల రామక్రిష్ణమ్మ W/o Late సి.రామప్ప, వయస్సు 78 సం॥లు, హిందూ, R/o D.No:5-14 ఇరికిరెడ్డిపల్లి గ్రామం, H/o మల్లేపల్లి, ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,

2.పాల నాగేశ్వరమ్మ W/o పి.వేమలనారాయణ, వయస్సు 48 సం॥లు, హిందూ, R/o D.No:1-3-588 5వ రోడ్డు, opp:BSNL Tower, అనంతపురం జిల్లా **...వాదులు**

ఎదిరి

1.చెవులనారాయణ స్వామి S/o Late సి.రామప్ప, వయస్సు 51 సం॥లు, హిందూ వ్యవసాయం, R/o వెలమవారిపల్లి గ్రామం, పులివెందుల మునిసిపాలిటీ మండలం, వైఎస్సార్ కడప జిల్లా. ఫోన్:9347695021.

2.చెవుల లక్ష్మిదేవి W/o చెవుల నారాయణస్వామి, వయస్సు 43 సం॥లు, హిందూ, Homewife R/o వెలమవారిపల్లి గ్రామం, పులివెందుల మండలం, వైఎస్సార్ కడప జిల్లా.

3.నవీన్ S/o రమేష్ వయస్సు 23 సం॥లు, హిందూ, వ్యవసాయము, R/o వెలమవారిపల్లి గ్రామం, పులివెందుల మునిసిపాలిటీ మండలం, వైఎస్సార్ కడప జిల్లా.

4.తలుపుల దేవి @ సింహం W/o దామోదర్, వయస్సు 46 సం॥లు, హిందూ, Homewife R/o D.No:12-1874, సరోజిని నగర్ RIMS Road, వైఎస్సార్ కడప జిల్లా.

...ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమను

ఇందుమూలంగా మీకు తెలియజేయడము ఏమనగా పైన తెలిపినా దావాలో వాదులు, ప్రతివాదులపై భాగ పరిష్కారమపు దావా వేసియున్నారు. పై దావా వాయిదా28/02/2024వ తేదిన ఉదయం 10:30 నిమిషాలకు పైన తెల్పిన కోర్టు నందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ యొక్క వాదనలు, అభ్యంతరములు తెలుపుకోవలెను. అట్లు హాజరు కానీ యెడల పై దావా నీ యొక్క పరోక్షమున తీర్మానించబడు అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:28/02/2024
స్థలం:కదిరి

ఎ.క్రిష్ణమూర్తి ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి,
వాదులతరుపు న్యాయవాది, కదిరి.
సెల్:9440310692, 8886389692,

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే అధికారులు, నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లాలనే ఉద్దేశంతోనే గడప గడప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యలను తెలుసుకోవడానికి భారీ ఎత్తున ప్రజా దర్బార్‌కు వచ్చారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - మైదుకూరు

ప్రత్యేక హోదా కాంగ్రెతోనే సాధ్యమని మైదుకూరుకు చెందిన సినీ నిర్మాత పెర్నపాటి విష్ణు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం తరుపున ఎమ్మెల్యేగా పోటి చేయడానికి విజయవాడ ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశానని తెలిపారు. కీ.శే. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మీలారెడ్డి పిసిసి పగ్గాలు చేపట్టడంతో ఎపిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో, ప్రజలల్లో మంచి ఉత్సాహం వచ్చిందన్నారు. మైదుకూరు నియోజకవర్గం తరుపున తనకు ఎమ్మెల్యే టికెట్టుకు సహకరిస్తున్న జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, మీడియా ఇన్‌ఛార్జికి ఎన్. తులసిరెడ్డికి ధన్యవాధాలు తెలిపారు.

బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలి

వేంపల్లె : స్థానిక పంచాయతీ పరిధిలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని వార్డు మెంబర్లు కోరారు. శుక్రవారం పంచాయతీ కార్యాల యానికి విచ్చేసిన డిపిఒ ప్రభాకర్‌రెడ్డిని వారు కలిసి బిల్లులు విషయంపై చర్చించారు. అధికార పక్షంలో ఉండి కూడా బిల్లులు రాలేదని వారు వాపో యారు. బిల్లులు మంజూరు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కోరారు. కరెంటు బిల్లులు కట్టడానికే పంచాయతీ నిధులు సరిపోతున్నాయని, ఇంక తమ బిల్లులు ఎప్పుడూ ఇస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర శాఖల పరిధిలో నిర్వహించిన పనులకు బిల్లులు మంజూరు చేసి పంచాయతీ పరిధిలో చేసిన పనులకు మాత్రం బిల్లులు మంజూరు కావడం లేదని వాపోయారు. తమ పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక బయట వ్యక్తుల దగ్గర వడ్డీలకు డబ్బులు తెచ్చుకుంటున్నామని డిపిఒ వద్ద అవేదన వ్యక్తం చేశారు. పాడా నిధులు రాక పోతే పంచాయతీ నిధులే మార్చిలోగా కొద్ది మేరకు బిల్లులు మంజూరు చేస్తామని డిపిఒ వారికి హామీ ఇచ్చారు. పాడా నిధులు మంజూరు అయితే వందశాతం బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - వేంపల్లె

పేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలందరికీ ద్వారా మెరుగైన వైద్యం అందించాలని ఎంపిడిఒ సంపతి దివిజా పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష–2 సందర్భంగా శుక్రవారం మండలంలోని అలిరెడ్డిపల్లెసచివాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య కిట్లును ఎంపిడిఒ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా రోగాలతో బాధపడే రోగులకు స్పెషలిస్ట్ వైద్యుల చేత వైద్య పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు చాలా ఉపయోగ పడుతుందని చెప్పారు. రోగులకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు కూడా అందజేస్తున్నారన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే రోగులు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ సభ్యుడు రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి ప్రదీప్ కుమార్‌రెడ్డి, వైద్యులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డుకు భూమిపూజ

ప్రజాశక్తి - దువ్వూరు

దువ్వూరు–ప్రొద్దుటూరు వెళ్లేందుకు ఏర్పాటు చేయబోయే సిసి రోడ్డుకు శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చినప్పుడు మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడుతూ, ప్రయాణికులకు, పాదాచారులు, ప్రజలకు తీవ్ర సమస్యగా మారుతుందని చెప్పారు. వెంటనే తాను ఆర్అండ్‌బి అధికారుతో దాదాపు రూ. 20 లక్షలు మంజూరు చేయించి పనులు ప్రారంభించామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి కానాల జయచంద్రరెడ్డి, సంఘన హరిహరనాథరెడ్డి, బొంతపల్లి వెంకటసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ చిరాకి బాష, వివి స్వామి, దువ్వూరు సర్పంచ్ చెన్న రాయుడు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No. 04 /2024

Gajjala Suresh S/o Gajjala Raja, aged 38 years, Hindu, Gold shop and Real-estate Business, residing at Door No.22/228, Om Shanthi Nagar, Kadapa City,YSR District- 516001,Aadhar No.2053 9151 2909, Cell No. 9866918195. **...Petitioner/Debtor**

Vs

1. Chenna sreenu S/o Ayyavaraiah aged about 51 Years, residing at D.No.24-154, Dorasani Palli, Proddutur Mandal, Y.S.R Kadapa District,Cell.9849473732.
2. Yesdan S/o Sundharam aged about 46 Years, residing at D.No.5-142, Near LIC office Proddutur, YSR Kadapa District. Cell No.9959829786.
3. Peeraiah S/oHussenaiah aged about 52Years, residing at D.No.12-475, Maddur Village Proddutur Madnal, YSR Kadapa District, Cell No.9010066952.
4. Boggula Subbarayudu S/o Subbanna aged about 48 Years, residing at D.No. 14-578, Near Rotary Club, Prodduru, YSR Kadapa District. Cell No.9949725018.
5. Bhanuprakash S/o Bhusanam aged about 49Years, residing at D.No. 14- 7894, Rajeswari colony, Proddatur town, YSR Kadapa District, Cell No. 9849691903.
6. G.Harish S/o G. LakshmiReddy aged about 37Years, residing at D.No. 45/414, Bomme Palli Village, Jammalamadugu Mandal,YSR Kadapa District. Cell No. 9535311718.
7. Chandra Obulareddy S/o Cennareddy, aged about 48Years, residing at D.No.25/897, Dhara apartment Macha Colony, Proddutur YSR Kadapa District. Cell. No. 9866866010.
8. Veeraiah S/o Ramaiah aged about 45Years, residing at D.No. 65/879-7, Madduru Chagalamarri Mandal, YSR Kadapa District, Cell No. 9550864947.
9. Prabhakar Reddy S/o Rama Gangireddy aged about 53Years, residing at D.No. 41-578, Rajeswary colony Proddutur, YSR Kadapa District. Cell.No.9573277825.
10. Prasad S/o Rajagopal aged about 53 Years, residing at D.No.2/5784,collage Road, Vempalli Mandal, YSR Kadapa District. Cell No. 9866358846.
11. Prasanna D/o M.C. Nagireddy, aged about 45 Years, residing at D.No.4/57, Near State Bank of india Opp,Jammalamadugu, YSR Kadapa District. Cell No.6301419731.
12. Raghu S/o Rambabu aged about 52Years, residing at D.No.54/879, Sriramula Peta, Prodatur, YSR Kadapa District. Cell.No. 9849083661.
13. Srinivasulu S/o Ramachandraiah aged about 56 Years, working as Dcc Bank, KamalaPuram, Sriramula Peta, Proddatur, YSR Kadapa District.Cell. No. 9573049390.
14. Sudharshan Reddy S/o Raja Reddy aged about 54Years, residing at D.No.14/875, Redderu Street, Proddutur, YSR Kadapa District. Cell No. 8008996625.
15. M. Taruni Subbareddy D/o Late M. Rama Subbareddy aged about 24 Years, RTPP, Proddutur, YSR Kadapa District. Cell No. 8328053675.
16. Chirra Lakshmidevi W/o Tata Ravi Shankar aged about 42years, residing at D.No. 4/987, Modam Palli, Proddutur Mandal, YSR Kadapa District, Cell No. 9849957842,8977602089.
17. Thuolaseswar Reddy S/o Bhaskar Reddy aged about 58Years, residing at D.No. 12-875, Rameswaram, Proddutur, YSR Kadapa District.
18. Unass S/o Devid aged about 45Years, residing at D.No. 45/784, YMR Colony, Proddutur,YSR Kadapa District.
19. Surya Prakash S/o IVRS nayudUu, aged about 43 Years, residing at Sriramula Peta, Proddutur, YSR Kadapa Ditrict. Cell No. 8247630344.
20. Ramanjanyulu S/o Rghu Rmudu aged about 45years, residing at D.No. 45/ 874, Badugu Varipalli, Proddutur, YSR Kadapa District. Cell No. 6305567145.
21. Sharifuddin (Kaddil Basha) S/o Alla Bakash aged about 53Years, Dno.12- 254, Koneti Kaluva Veedi, Proddutur. Cell.No. 9182977153.
22. DappelloBabu S/o D Balaiah aged about 49Years, residing at DNo. 43/325, Lingareddy Colony, Proddutur, YSR Kadapa District.
23. Addhala Ganganna S/o Govindu aged about 65Years, residing at D.No. 4- 578, Near Rotary Club, Proddutur, YSR Kadapa District.Cell No.9985922427.
24. Nallaballe Obules S/o Subbarayudu aged about 55Years, residing at D. No. 23-581,Near Sai Baba Tempul, Jammalamadugu, YSR Kadapa District,Cell No. 9959294948.
25. Chirichapala Bala Kullayappa S/o Kullayappa aged about 45Years, residing at D.No. 25/1459, YMR Colony, Goutham Highe school,Opp Tilar Shop Proddutur, YSR Kadapa District.Cell No. 9030086175.
26. G. Sudhakar S/o G.Raja, aged about 39Years, residing at D.No. 22/228, K,K Street, Proddutur,Ysr Kadapa District,Cell No.9849415233.
27. Kalluri Suresh S/o K.Vengamunaiah, aged about 43 Years residing at D.No.14/1245,Mittamadi, Near Blubirds High School, Proddutur, YSR Kadapa, Cell.No. 9440222513.
28. K.Venkata Subbamma wife of Ramanaiah, age 45 years. Residing at Door No.12/1, S.T.Colony, Porumamilla, YSR Kadapa District,Cell No.9959634803.

...Respondents/Creditors

NOTICE

Whereas the petitioner filed the insolvency petition before the Honourable Additional Senior Civil Judge Court, Kadapa and the same is posted for your appearance on 29-02- 2024, you are hereby directed to appear before the Honourable Court at 10.30 a.m., in person or through your counsel, otherwise the petition may be decided in your absence.

//By Order of the Court//

G. MADAN MOHAN REDDY,
G. VENKATA SREENIVASULU
Advocates for the petitioner, Kadapa City.